ఘంటసాల సావిత్రి,
13, పార్థసారధి పురం,
టి. నగర్,
చెన్నై.



## విజ్ఞప్తి

ప్రియమైన ఘంటసాల అభిమానులకు,

ఈ మధ్యకాలంలో నేను ప్రచురించిన 'ఘంటసాల భగవద్గీత - గాననేపధ్యం' అనే పుస్తకాన్ని చదివిన అనేకమంది అభిమానులకు దానిలోని కొన్ని విషయాలు వారి మనసును నొప్పించాయని తెలిసి, నేను చాలా బాధపడ్డాను. అయితే ఘంటసాల గారి భార్యగా నాయందు మీకుగల అశేషమైన గౌరవానికి, అభిమానానికి నాకు మీమీదగల మాతృవాత్సల్యముతో పత్రికాముఖముగా వివరణ ఇవ్వడానికి సాహసిస్తున్నాను.

సత్య, ధర్మ, ఆధ్యాత్మిక చింతనాపరుడు, గానయోగి అయిన ఘంటసాలగారు, భగవద్గీతాసారాన్ని, సామాన్యులకు, పామరులకు అర్థమయ్యేరీతిలో, సరళమైన భాషలో వివరించి వారిని తరింపచేయాలనే సత్సంకల్పముతో, తనకు అనారోగ్యముగా వున్నప్పటికినీ లెక్కచేయక, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తన అమరగానముతో శ్లోకములను, తాత్పర్యమును పఠించారు. భగవద్గీత రికార్డులు వెలువడకుండానే, దేవతల పిలుపుతో శివసాన్నిధ్యాన్ని చేరారు. భగవద్గీత శ్లోకాలకు

వ్యాఖ్యానాన్ని వ్రాసింది శ్రీ కోట సత్య రంగయ్య శాస్త్రిగారు. ఘంటసాలగారు ఇంటిలోనేవుండి, శ్లోకములకు వివిధరాగాలలో సంగీతాన్ని సమకూర్చుకునేవారు. సత్యరంగయ్య శాస్త్రిగారి వ్యాఖ్యానము కాస్త కఠినముగా అనిపించడముతో, ఈ సంకలనం పామరులకు అర్థమయ్యేలా వుండాలని కోరుకున్నారుకాబట్టి, ఏ చదువూలేని నాతో ఈ శ్లోకతాత్పర్యములు ఏలావున్నాయి అని అడుగుతూ, తగిన సవరణలు చేసుకొనేవారు. నేను పుస్తకములో వ్రాసిన విషయముయొక్క భావముకూడా అదేయని అభిమానులకు మనవి చేసుకుంటున్నాను. ఘంటసాల వంటి భాషాకోవిదునికి, సంగీతసామ్రాట్టుకి చెప్పే స్థాయి నాకేమాత్రంలేదు. నేను నాభావాలను విశదీకరించడములోను, ఆ విషయములను క్రోడీకరించి వ్రాయడములోను, అవి ముద్రించడములోను కొంత సామీప్యము లోపించిదేమోనని కొందరు అభిమానులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఏది ఏమైనా అది అభిమానుల మనస్సులను కష్టపెట్టడము అత్యంత దురదృష్టకరము. నేను వృద్ధాప్యభారమువలన అన్ని విషయములను నిశితముగా పరిశీలించకపోయినాను.

ఘంటసాల భగవద్గీత యొక్క గాననేపథ్యమును గ్రంథస్థముచేయుటలో అనేకమంది అభిమానులు తమవంతు సహకారాన్ని ఆందించారు. కావున ఆ మహాగాయకుడిని అవమానపరచాలనే ఉద్దేశ్యము ఎవరికీలేదని అభిమానులు గ్రహించగలరని ఆశిస్తున్నాను. మీరు ఎప్పటిలాగనే మీ అభిమానమును నామీద చూపించగలరని, ఆ మహాగాయకుని గాత్రం తరతరాలకు వినిపించేలా చేస్తారని నేను ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ శలవు తీసుకుంటున్నాను.

*ఘంటసాల సావిత్రి*